రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 19, 2014

# రోడ్లు పట్టడం వారికి ఎంతో సరదా

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఢిల్లీ ముఖ్య మంత్రి, ఆయన పార్టీ సభ్యులతో కలిసి కేంద్ర హోం శాఖా మంత్రి నివాసం వద్ద నిరసనకు దిగారు. ముగ్గురు పోలీసు అధికారులను తాత్కాలికంగా పదవినుండి తొలగించాలని వారి డిమాండు, వారు చెప్పేది ఎందుకంటే వారు వారి బాధ్యతలను నిర్వర్తించలేదని. ఆం ఆద్మీ పార్టీకి (ఎ.ఎ.పి.) కి సచివాలయంలో కూర్చొనేందుకంటే దర్నాలో కూర్చోవడమే సరదాగా ఉన్నది అని కనిపిస్తున్నది. గత మూడు వారాల్లో కనబడింది ఏమిటంటే సచివాలయంలో ఉన్నప్పుడు వారు స్వవినాశానికి పాల్పడతారు.

దేశవ్యాప్తంగా వారి సభ్యులు పరస్పర విరుద్ధమైన భాష మాట్లాడుతారు. దాని సంస్థలో పద్ధతి అస్తవ్యస్తం. ఆ పార్టీలో రకరకాల వారున్నారు, సిద్ధాంతకర్తలు, సంస్కర్తలు, సొంత అభిప్రాయాలకు లోనైన వారు, స్వధర్మ పారాయణులు ఉన్నారు. కొందరు మద్దతుదారులు పార్టీలో చేరారు లేక ఒక సిద్ధాంతంపై ఆధారపడి ఓటు వేశారు. పార్టీ ఏర్పాటు చేయడం, ప్రభుత్వాన్ని నడపడం అనేవి పోరాటాన్ని నడపడానికి భిన్నమైనవి. ఆ పార్టీ తరపున ఢిల్లీలో న్యాయ శాఖా మంత్రిగా వ్యవహరిస్తున్నతను ఢిల్లీలో నివసిస్తున్న ఆఫ్రికావాసుల విషయంలో తీవ్ర సమస్యలణు రేకెత్తించారు. ఆయన వ్యవహారం జాతి ద్వేషంపై ఆధారపడినట్టున్నది. దాని అసాంప్రదాయక పనితీరు క్రొద్ది కాలంలోనే దానిని దెబ్బ తీసినట్టున్నది. సమూహికంగా నిర్ణయాలు తీసుకోలేరు. అవి ప్రజాకర్షక సాధకాలు మాత్రమే కాగలవు. ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రక్రియ ద్వారా దేశ వ్యాప్తంగా తమ మద్దతుదారులను ఉత్తేజ పరచడానికి పూనుకొన్నది. ఇప్పుడు ఆ పార్టీ ప్రభుత్వ వ్యవహారం రోజు రోజుకూ ఇబ్బందికరంగా మారుతున్నది. ఒక రోజు పాటించదలచిన ధర్నా దానికి కాంగ్రెస్ తో ఉన్న ఒప్పందాన్ని తెగతేన్చుకోవడానికా? అలా ఎ.ఎ.పి. ప్రభుత్వ బాధ్యతలను వదులుకొని తిరిగి రోడ్లు పట్టా లనిఉన్నదా? లేక కాంగ్రెస్ సంసిద్ధంగా లేని తరుణం చూసి, ఆ పార్టీ హోం శాఖా మంత్రిపై వత్తిడి తెచ్చి వంచడానికి ప్రయత్నిస్తున్నదా?

✻✻✻✻✻